# శాంతి సామరస్యాలు.. కేసీఆర్ పాలనకు నిదర్శనం



యూసుఫ్‌గూడ ఎంఎస్ఆర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

**ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్**

జూబ్లీహిల్స్, నవంబర్ 27: తెలంగాణలో శాంతి సామరస్యాలు వెల్లివిరిసాయని, మత ఘర్షణలు మచ్చుకైనా చోటుచేసుకోకపోవడం ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థ పాలనకు నిదర్శనమని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లో ఎంఎస్ఆర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌వాసులతో గ్రూప్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు, ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్‌కు ఓటు వేసి హ్యాట్రిక్ విజయం అందిస్తామని అపార్ట్‌మెంట్ వాసులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు, విద్యుత్, నీటి సరఫరాలలో ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు రాలేదన్నారు. అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నం:1గా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్, ఎంఎస్ఆర్ టవర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ మురళీ మోహన్, సభ్యులు ఆర్.రమేష్ కుమార్, బాబా, శ్రీనివాస రావు, శివాజీ, సురేష్, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు చిన్న యాదవ్, నాగరాజు, బాబి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు.. హ్యాట్రిక్ పాలన ఖాయం

**మంత్రి చామకూర మల్లారెడ్డి**



తిమ్మాయిపల్లిలో ప్రజలతో రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి చామకూర మల్లారెడ్డి

కీసర, నవంబర్ 27: ఈ నెల 30న జరగనున్న మేడ్చల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీ సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసర మండలంలోని తిమ్మాయిపల్లి, నర్సంపల్లి తదితర గ్రామాల్లో సోమవారం మంత్రి చామకూర మల్లారెడ్డి భారీ రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మన సీఎం కేసీఆర్ 10 ఏండ్లల్లో వందేళ్ల అభివృద్ధి చేశాడన్నారు. మన సీఎం కేసీఆర్ అమలు చేసిన ప్రభుత్వ పథకాలు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే పథకాలని, ప్రతి ఇంటికి ఏదో రకంగా లబ్ధి చేకూరుతుందన్నారు. మేడ్చల్‌లో తను చేసిన అభివృద్ధి పథకాలే తన గెలుపునకు విజయ సోపానాలు అవుతాయన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాయన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగానే కాకుండా స్వచ్ఛందంగా కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి అడ్రస్ లేకుండా పోతుందన్నారు. ఈ కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. పలు గ్రామాల నుంచి కూడా కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. మంత్రి వారికి కండువా గప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పిడిచుట్టి పెంటయ్య, సత్తమ్మ, తిమ్మాయిపల్లి ఎంపీటీసీ కందాడి ప్రమీల అమరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటుతోనే శివారుకు మహర్దశ

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్**



కొంపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, చిత్రంలో పలువురు బీఆర్ఎస్ నేతలు

దుండిగల్, నవంబర్ 27: నగర శివారు మున్సిపాలిటీలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌సీఎల్ పార్కు, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్, ఉమా మహేశ్వర కాలని, వెన్‌సాయి, శ్వేత, శుభం, జయభేరి, శ్రీనివాస్‌నగర్ కాలనీ, కొంపల్లి విలేజ్, సెంట్రల్ పార్కు, దూలపల్లి ఎస్సీ కాలనీ, దూలపల్లి విలేజ్, ఎన్టీఆర్ విగ్రహం, 120 గజాలు, 60 గజాల ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఈ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో నగర శివారు మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున ప్రభుత్వం నిధులు కేటాయించింది. దీంతో గణనీయమైన అభివృద్ధి సాధించాయన్నారు. ఆయా మున్సిపాలిటీలలోని అన్ని కాలనీలు, బస్తీలల్లో మౌలిక వసతులైన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పార్కుల నిర్మాణం వంటి వసతులను కల్పించామని తెలిపారు. రానున్న రోజులల్లో ఆయా కాలనీలు, బస్తీలల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అదే సమయంలో అర్హులందరికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించినట్లు స్పష్టం చేశారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహా అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈవీఎంలోని మూడో నంబర్‌లో ఉన్న కారుగుర్తుపై ఓటు వేసి హ్యాట్రిక్ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కొంపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్వేగంతో కాదు.. విజ్ఞతతో ఆలోచించండి



- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి
- కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ షోలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 27: కూకట్‌పల్లి నియోజకవర్గంలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలు కుట్రలు పన్నుతున్నారని, పదేండ్ల కాలంలో కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన అభివృద్ధి, పేదలకు అందిన సంక్షేమ పథకాలను చూడాలని ఉద్వేగంతో కాకుండా విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు కోరారు. కేపీహెచ్‌బీ కాలనీలో సోమవారం నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడారు. పదేండ్లలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందిందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దన్నారు. కూకట్‌పల్లిలో రూ.6 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం రిజర్వాయర్లు, పైప్‌లైన్ వ్యవస్థలను ఆధునీకరించామని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లై ఓవర్‌లు, అండర్ పాస్‌లు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. నగరంలో శాంతి భద్రతలను కాపాడటం వల్ల అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో ప్రజలంతా సంతోషంగా జీవిస్తున్నట్లు తెలిపారు.

# బండారికి అన్ని వర్గాల సంపూర్ణ మద్దతు

**ఉప్పల్ పాత బస్తీ రజక సంఘం సైతం..**



ఉప్పల్ పాతబస్తీ రజక సంఘం నేతలతో బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, నవంబర్ 27: ఎన్నికలు మూడు రోజులుండటంతో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్ని వర్గాల మద్దతును కూడగడుతున్నారు. ఉప్పల్ పాత బస్తీ భరత్‌నగర్ రజక సంఘం నేతలు, సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. నిత్యం ప్రజలతో ఉంటానని, తనకు మద్దతు తెలుపాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని సంఘం సభ్యులకు బండారి విజ్ఞప్తి చేశారు. కుల వృత్తుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేయూత ఇస్తుందన్నారు. రజకులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సేవలందిస్తుందన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నేతలు మాట్లాడుతూ, ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికే తమ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరటికాయల భాస్కర్, రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, అంతి గారి జంగయ్య, ముదిగొండ రవీందర్, ముదిగొండ బాలకృష్ణ, అంతిగారి రవి, ముదిగొండ శ్రీకాంత్, అంతిగారి పాండు, జూపల్లి బంటి, ఎర్ర అశోక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం.. మరింత అభివృద్ధి చేద్దాం

**ఎల్బీ నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



గడ్డి అన్నారం – తిరుమలనగర్‌లో గజమాలతో పాటు గొర్రెపిల్లను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి అందజేసిన బీఆర్ఎస్ నేత యాద శంకర్

ఎల్బీనగర్, మార్చి 26: ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, అభివృద్ధిని మరింతగా చేద్దామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గడ్డి అన్నారం డివిజన్‌లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. బీఆర్ఎస్ నాయకుడు యాద శంకర్ ఆధ్వర్యంలో తిరుమలనగర్‌లో భారీ గజమాలతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి స్వాగతం పలుకడంతో పాటు గొంగడి, గొర్రెపిల్లను ఎమ్మెల్యేకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. 50 ఏండ్లు అధికారంలో ఉండి కాంగ్రెస్ సాధించలేనిది, తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ సాధించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ కుంభకోణాలేనని, సొంత పార్టీ నాయకుల టిక్కెట్లే అమ్ముకునే ఘన చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పాలనను చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గడ్డి అన్నారం డివిజన్ వరద ముంపు నుంచి గట్టెక్కించేందుకు వరదనీటి కాలువల నిర్మాణంతో పాటుగా సరూర్‌నగర్ చెరువు కట్ట తూముల గేట్లను ఏర్పాటు చేశామన్నారు. గడ్డి అన్నారం అభివృద్ధితో అన్ని విధాలుగా ముందుకు పోతున్నామని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయలేని పథకాలను తెలంగాణలో ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో భవాని ప్రవీణ్ కుమార్, శ్రీశైలం యాదవ్, కృష్ణ యాదవ్, రమేష్ ముదిరాజ్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, బాలా గౌడ్, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, లక్ష్మణ స్వామి అశోక్ గౌడ్, శంకర్, మల్లికారెడ్డి, శైలజ, విజయలక్ష్మి పాల్గొన్నారు.